పోటీల్లో విజేతలతో ఉపాధ్యాయులు, అధికారులు

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

● జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్

సూర్యాపేట అర్బన్, జూన్ 29 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కాలుష్యనియంత్రణా మండలి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రధానాంశంగా పోస్టర్ మేకింగ్, కవితా రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన ప్రమీల, సబా ఖానం, అరుణ్, హనీషిని, నజ్రా, కీర్తి ప్రియ, యశ్వంత్‌లకు బహుమతులు అందించారు. బాల భవన్ సూపరిండెంట్ రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

● బీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్

మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న గండూరి కృపాకర్

బొడ్రాయిబజార్, జూన్ 29 : కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్, లయన్స్‌క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్‌లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం వారు సర్టిఫికెట్లు అందించారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి ఆధ్వర్యంలో 120 మంది మహిళలకు శిక్షణ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వెన్న కవిత, ట్రెజరర్ ఢాకా విజయలక్ష్మి, మందడి రమాదేవి, కేతిరెడ్డి పద్మ, శిక్షకురాలు రేణుక పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీరందించడం అభినందనీయం

● మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు

కోదాడ రూరల్, జూన్29: పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో సజ్జ త్రివేది తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్యూర్ ఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా తాగునీరందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శనివారం ప్యూరిఫైడ్ ప్లాంట్‌ను ఎడమకాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డాక్టర్ సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీలారమేశ్, కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమాబాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సత్యబాబు, సామినేని నరేశ్, హైమావతి, సరోజిని నటేశ్‌కుమార్, నాగమణి పాల్గొన్నారు.



ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

● ఎంపీపీ దర్శనాల అంజయ్య

అడ్డగూడూరు, జూన్ 29 : గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య సూచించారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్త మండలంలో మొదటి ఎంపీపీగా తనకు అవకాశం కల్పించిన ప్రజలకు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జూలై 3న పదవుల గడువు ముగుస్తుండడంతో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గుండిగ జోసఫ్, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ కెమెరా దినోత్సవం

ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, జూన్ 29 : జాతీయ కెమెరా దినోత్సవాన్ని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

CHANGE OF NAME

I, MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO, R/o 1-4-249/102/1/B/19/ 1/A; Balaji Nagar, SURYAPET, SURYAPETdist. T.G. hereby state that my name recorded in my SSC certificate as M V NAGESHWAR RAO S/o RAMA RAO. I changed my name as per Aadhar card as MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO. Hence both names are same.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తుంగతుర్తి: 9182777638

ధరణి పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పక్కన అదనపు కలెక్టర్ బీఎస్ లత

సూర్యాపేట, జూన్ 29 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పది రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం ధరణి సమస్యలపై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అధికారులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలి

● కలెక్టరేట్ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 29 : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు గనుల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదన్నారు. సింగరేణి బొగ్గు గనుల తవ్వకం కోసం స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అని, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలం పాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమన్నారు. వేలం పాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వేలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొనడం ప్రైవేటీకరణను ఆమోదించడమే అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, శేఖర్, సైదమ్మ, పులుసు సత్యం, పల్లె వెంకటరెడ్డి, చినపంగ నర్సయ్య, ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు నూతనకల్ మండల సర్వసభ్య సమావేశం

నూతనకల్, జూన్ 29 : మండల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునీత తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు

మఠంపల్లి ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆంజనేయులు

మఠంపల్లి, జూన్ 29 : మండలం ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆంజనేయులు శనివారం వాధ్యతలు చేపట్టారు. ఎంపీడీఓగా పని చేస్తున్న మామిడి జానకిరాములు ఉద్యోగ విరమణ పొందగా ఎంపీఓ ఆంజనేయులుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

నేడు రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

పాలకవీడు, జూన్ 29 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఆదివారం రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ, సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఏఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించే కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు తెలుపాలని కోరారు.

సీఐటీయూ మోతె మండల కన్వీనర్‌గా శ్రీనివాస్

మోతె, జూన్ 29 : సీఐటీయూ మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన దోసపాటి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రాఘవపురం ఎక్స్‌రోడ్డులోని పీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్లో జరిగిన సంఘం మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా చిట్యాల రవిచంద్ర, ఒగ్గు సైదులు, సామ సంజీవరెడ్డి, గంట లక్ష్మణ్, ఎన్. నాగరాజు, కె. వీరారెడ్డి, రవి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

పారిశుధ్యం మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలి

● ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్, జూన్ 29 : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆదేశించారు. గ్రామంలో డెంగీ కేసులు నమోదు కావడంతో శనివారం వైద్య బృందంతో కలిసి ఆయన గ్రామంలో పర్యటించారు. పారిశుధ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, సీహెచ్ఓ పద్మ, గ్రామకార్యదర్శి గిరిజాకుమారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● డీఏఓ శ్రీధర్‌రెడ్డి

స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 29 : డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం హుజూర్‌నగర్‌లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఏడీఏ సంధ్యారాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణంలో రిజిస్టర్, స్టాక్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పంటల నమోదులో భాగంగా జీలుగు పంటను పరిశీలించారు. ఆయన వెంట ఏఓ స్వర్ణ ఉన్నారు.

రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

సమావేశంలో మాట్లాడుతున్న డీసీఓ పద్మ

చివ్వెంల, జూన్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతులు తమ అభిప్రాయాలు తెలుపాలని ప్రాథమిక సహకార సంఘాల డీసీఓ పద్మ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధరీర్‌రావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని, రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎక్కువ మంది రైతులు సాగు చేసిన భూమికి రైతు భరోసా ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీఎల్సీ కృష్ణ, సీఈఓ వాసు, ఏఓ ఆశాకుమారీ, ఎఈఓలు పవన్, సాయి, వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుర్రా సైదులు పాల్గొన్నారు.

మునగాల ఏఎస్ఐకు సన్మానం

ఏఎస్ఐ దంపతులను సన్మానిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేటసిటీ, జూన్ 29 : మునగాల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న నాగేశ్వర్‌రావు దంపతులను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆడ్మిన్ అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్‌గా విధి నిర్వహణ మొదలు పెట్టి వివిధ పోస్టుల్లో 34 సంవత్సరాలు సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ ఏఎస్పీ ఆర్.జనార్ధన్‌రెడ్డి, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, సూపరింటెండెంట్ శ్రీకాంత్, సభ్యులు అంజన్ రెడ్డి, వెంకయ్య, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● సీహెచ్ఓ బిచ్చునాయక్

తిరుమలగిరి, జూన్ 29 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక ఆరోగ్య అధికారి (సీహెచ్ఓ) బిచ్చు నాయక్ సూచించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాజియా, సూపర్‌వైజర్ రామచంద్రు, పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, జూన్ 29 : నేరేడుచర్ల పట్టణంలో టౌన్ –1 ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్‌పహాడ్ రోడ్డు విస్తర్ణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను మారుస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

నూతనకల్ ; జూన్ 29 : మండలంలోని అల్లూనూరు ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన బంటు కాంత్రికుమార్, మాజీ ఉపసర్పంచ్ పోడేటి ప్రదీప్, బంటు బద్రీ కలిసి రూ.20 వేల విలువైన మైక్ సెట్, కుర్చీలను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పుల నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి పాఠశాల అభివృద్ధికి జడ్పీ నిధులు

● జడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్

మాట్లాడుతున్న జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, జూన్ 29 : అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి జడ్పీ నిధులు విడుదలైనట్లు జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి రూ.3లక్షలు, నీటి వసతి కల్పనకు రూ.2లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ బాలూనాయక్, ఉపధ్యాయులు ఉన్నారు.

సాయిచంద్‌కు నివాళి

సాయిచంద్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు, జూన్ 29 : గాయకుడు, బీఆర్ఎస్ నాయకుడు సాయిచంద్ ప్రథమ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ తన పాటలతో ప్రజలను చైతన్య పర్చాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంద నాగయ్య, మహబూబ్ అలీ, గంగరాజు కరుణాకర్, వీరబాబు, రాకేశ్, సుదర్శన్, సిద్దు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

వృత్తికి న్యాయం చేసినప్పుడే గుర్తింపు

● ఎంపీపీ భూరెడ్డి కళావతి, జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నూతనకల్; జూన్ 29 : ఉద్యోగులు తమ వృత్తికి న్యాయం చేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తూము హనుమంతరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధాసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రమామల్లారెడ్డి, ఎంఈఓ రాములు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

● పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి

బొడ్రాయిబజార్, జూన్ 29 : నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జూలై నిర్వహించే రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, ధరావత్ రవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. పరీక్ష పత్రాల లీకేజీ పట్ల కేంద్రం ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీకి కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ బాధత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మున్నా అశోక్, కోశాధికారి బండి రవి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమంత వాహన సేవ

హనుమవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

బొడ్రాయిబజార్, జూన్ 29 : జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజారోహణం, బలిహరణ, అగ్ని ప్రతిష్ఠాపన, దివ్య ప్రబంధ పారాయణం, పూర్ణాహుతి, హనుమాన్ వాహన సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటనారాయణ, సిబ్బంది, ఆండాల్ గోష్టి భక్తబృందం పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● అదనపు కలెక్టర్ బీఎస్ లత

మహిళలకు సర్టిఫికెట్స్ అందిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

సూర్యాపేట, జూన్ 29 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం ద్వారా మహిళలకు రెండు నెలల పాటు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందిన మహిళలకు శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకన్నప్పుడే రాణించగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, ఏసీడీపీఓ రూప, మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య, రేవతి, వినోద, తేజస్విని, క్రాంతి, భవ్య పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

బొడ్రాయిబజార్, జూన్ 29 : పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం పట్టణం లో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరేండ్లుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. దాంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదనె సాకుతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రులు వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటి వరకు కూడా బకాయిలు విడుదల చేయలేదన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, బానోతు వినోద్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.